## క్లుప్తంగా

### వలంటీర్లతో సరుకుల పంపిణీ

**తవణంపల్లె:** నిత్యావసర వస్తువులను వలంటీర్ల సహకారంతో ఎండీయూలు రేషన్‌కార్డుదారులకు పంపిణీ చేయాలని తహసీల్దార్ గుణశేఖర్ రెడ్డి తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో శనివారం చౌకదుకాణ డీలర్లు, ఎండీయూలు, వీఆర్‌ఓలకు నిత్యావసరాల వస్తువులు పంపిణీపై సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ గుణశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో జనవరి ఒకటో తేదీ నుంచి ఎండీయూలు, వలంటీర్లు భాగస్వామ్యంతో నిత్యావసర వస్తువులను విధిగా సకాలంలో పంపిణీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీటీ నరేష్, వీఆర్‌ఓలు, చౌకదుకాణ డీలర్లు, ఎండీయూలు పాల్గొన్నారు.

### డైరీ ఆవిష్కరణ

**చిత్తూరు కార్పొరేషన్ :** విద్యుత్ ఓసీ ఉద్యోగుల సంఘం డైరీని సీఎండీ సంతోషరావు శనివారం తిరుపతిలో ఆవిష్కరించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం శ్రద్ధగా ఉందని సీఎండీ అన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు రెడ్డి, డిస్కం అధ్యక్షులు సతీష్, కార్యదర్శి రంగారావు నాయకులు వసంతనాయుడు, వాసుదేవరెడ్డి, చంద్రమౌళి పాల్గొన్నారు.

### నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం



విరాళాన్ని అందిస్తున్న దాత కుటుంబ సభ్యులు

**కాణిపాకం(యాదమరి):** కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామి నిత్య అన్నదానానికి రూ.లక్ష విరాళాన్ని గూడూరుకు చెందిన కృష్ణచైతన్య ఆలయ అధికారులకు అందించారు. దాత కుటుంబ సమేతంగా శనివారం స్వామివారి దర్శనార్థం విచ్చేసి ఆలయ అధికారులకు స్వామివారి నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం అందించారు. దాత కుటుంబ సభ్యులకు స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్‌స్పెక్టర్ విఘ్నేష్ పాల్గొన్నారు.

### దుప్పట్లు పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న దాత

**చిత్తూరు రూరల్:** నగరంలో చలితీవ్రతను దృష్టిలో ఉంచుకొని శనివారం దాత పార్థసారథి నాయుడు దుప్పట్లు పంపిణీ చేశారు. న్యూబాలాజీ కాలనీ, అరుల్ నాదపురం వీధిలో నివాసముంటున్న వృద్ధులకు, మహిళలకు పెద్ద ఎత్తున దుప్పట్లు పంపిణీ చేశారు. కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలు కొనసాగించి పేద ప్రజలకు సహకారాన్ని అందించాలని పార్థసారథి నాయుడు పిలుపునిచ్చారు. స్థానిక నాయకులు వెంకటేష్, మధు, రాజా తదితరులు పాల్గొన్నారు.

### హక్కులను తెలుసుకోవాలి

**యాదమరి:** గ్రామాల్లో నివసించే ప్రజలు తమ హక్కులను తెలుసుకోవాలని తహసీల్దార్ హనుమంతు కోరారు. మండలంలోని పెరియంబాడి దళితవాడలో శనివారం మానవహక్కులపై గ్రామీణ ప్రజలకు సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామంలో ఎటువంటి సమస్యలు వచ్చినా నేరుగా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చన్నారు. మధ్యవర్తులతో పంచాయతీలు వద్దని సూచించారు. అధికారులు, దళిత నాయకులు మురుగేష్, నాగరాజు పాల్గొన్నారు.

**అంటరానితనాన్ని రూపుమాపాలి**

**పూతలపట్టు:** సమాజంలో జరుగుతున్న అంటరానితనాన్ని రూపుమాపాలని తహసీల్దార్ విజయ భాస్కర్ తెలిపారు. మండలంలోని బూసిపల్లిలో శనివారం పౌరహక్కులపై గ్రామస్తులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ప్రతి పౌరుడు హక్కులను వినియోగించుకోవడంతోపాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై అవగాహన కల్పించుకోవాలని సూచించారు. నిమ్న జాతుల వారిని కించపరిచి మాట్లాడితే చట్ట ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. ఎంపీడీవో గౌరి, హెడ్ కానిస్టేబుల్ మనోహర్, మండల సర్వేయర్ గోపి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

### కుష్టువ్యాధి సర్వే వేగవంతం చేయాలి

**యాదమరి:** మండల పరిధిలో వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు చేపడుతున్న కుష్టువ్యాధి సర్వే వేగవంతం చేయాలని యాదమరి వైద్యాధికారి అనిల్‌కుమార్ నాయక్ కోరారు. మండలంలోని పలు గ్రామాలలో శనివారం వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు కలసి నిర్వహిస్తున్న కుష్టువ్యాధి సర్వే కార్యక్రమాన్ని మొలకమడుగు గ్రామంలో పరిశీలించారు. అనంతరం గ్రామీణ ప్రజలతో మాట్లాడుతూ గోధుమ రంగులో ఉండి నొప్పిలేని మచ్చలు ఉంటే వెంటనే చికిత్సలు చేసుకోవాలని కోరారు. వైద్య సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి గడపకూ వెళ్లి ప్రతి ఒక్కరినీ పరిశీలించాలని కోరారు. సర్వేలో ఏమైనా అనుమానాలు ఉంటే వెంటనే డీపీఎం దృష్టికి తీసుకురావాలని సూచించారు. కుష్టు అంటువ్యాధి కాదని, వ్యాధి ఉన్నవారు మందులు వాడితే వెంటనే తగ్గిపోతుందని వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

---

తవణంపల్లె : హైస్కూల్లో క్రీడాకారులను పరిచయం చేసుకొంటున్న హెచ్‌ఎం శ్రీరంజని, అరగొండలో క్రికెట్ కిట్లు పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు, యాదమరి: క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు







# క్రీడాకారుల ఉజ్వల భవితకు నాంది

**ఐరాల:** గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీసి వారి ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలకడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వైస్ ఎంపీపీ రోజా అన్నారు. మండలంలోని ఎం.పైపల్లె సచివాలయం పరిధిలో శనివారం క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలోని యువత ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనడం కార్యక్రమం విజయవంతానికి నిదర్శమన్నారు. క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, ఖోఖో, కబడ్డీ పోటీల ద్వారా గ్రామీణ ప్రాంతాల నుంచి ఉత్తమ క్రీడాకారులను ఎంపిక చేసేందుకు ఆడుదాం ఆంధ్రా ఎంతో దోహదపడుతుందన్నారు. అనంతరం క్రికెట్ పోటీల్లో విజేతగా నిలిచిన జంగాలపల్లె టీమ్‌కు స్థానిక వైఎస్సార్‌సీపీ నేత ప్రభాకర్‌రెడ్డి సొంత నిధులు రూ.5,116, రన్నర్స్‌గా నిలిచిన మోటకాంపల్లె టీమ్‌కు రూ.3,116 నగదు బహుమతి అందజేశారు. మ్యాచ్‌లో ఉత్తమ ప్రతిభ కనబరచిన చరణ్, మణికంఠన్‌కు ఒక్కొక్కరికి రూ.1,116 చొప్పున నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జమున, స్థానిక నేత మునస్వామి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రమీల పాల్గొన్నారు.



చిత్తూరు: టాస్‌వేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**క్రీడలకు ఆదరణ**

**చిత్తూరు కార్పొరేషన్:** ఆడుదాం ఆంధ్రా ద్వారా క్రీడలకు మరింత ఆదరణ వస్తోందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. సంతపేటలో శనివారం క్రీడాపోటీలను ప్రారంభించి మాట్లాడారు. శారీరక శ్రమతో ఆరోగ్యం ఉంటుందన్నారు. నిత్య జీవితంలో ఏదో ఒక ఆటను ఆడుతూ ఉండే విధంగా చూడాలన్నారు. క్రీడ కార్యక్రమాన్ని ప్రభుత్వం పండుగలా నిర్వహిస్తోందన్నారు. కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షులు జ్ఞానజగదీష్ నాయకులు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

**ఉల్లాసంగా ఉత్సాహంగా పోటీలు**

**యాదమరి:** మండల పరిధిలోని సచివాలయాల వద్ద శనివారం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని అధికారులు ఉల్లాసంగా ఉత్సాహంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అన్ని గ్రామ సచివాలయాల వద్ద కార్యదర్శుల ఆధ్వర్యంలో ఆడుదాం అంధ్రా కార్యక్రమంలో క్రికెట్, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్ క్రీడలను నిర్వహించారు. క్రీడాకారులు ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎంపీడీఓ శివరాజ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

**పోటాపోటీగా తలపడుతున్న క్రీడాకారులు**

**తవణంపల్లె:** మండలంలోని అరగొండ, తవణంపల్లె ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన పోటీల్లో క్రీడాకారులు పోటాపోటీగా తలపడ్డారు. హైస్కూల్లో ఎంపీడీఓ అబ్దుల్‌కలాం ఆజాద్, హెచ్‌ఎం శ్రీరంజని క్రీడాకారులను పరిచయం చేసుకొని ఆటల పోటీలను ప్రారంభించారు. కబడ్డీ పోటీల్లో పురుషుల విభాగంలో ఆరు బృందాలు, మహిళ విభాగంలో నాలుగు బృందాలు పోటీపడ్డాయి. ఖోఖో పోటీల్లో పురుషుల విభాగంగా మూడు బృందాలు తలపడ్డారు. అరగొండ హైస్కూల్లో వాలీబాల్, ఖోఖో ఆటలను ఆడారు. క్రీడాకారులకు క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**కోలాహలంగా క్రీడాపోటీలు**

**పూతలపట్టు:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో భాగంగా పూతలపట్టు, పేట అగ్రహారం, వేపనపల్లి, తలపులపల్లి, పోటుకనుమ సచివాలయ పరిధిలో క్రీడా పోటీలు కోలాహలంగా సాగాయి. ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులు, పర్యవేక్షకులు ఎక్కువ మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గౌరి, వైస్ ఎంపీపీ ద్వారకనాథ్ రెడ్డి, ఎంఈవోలు కృష్ణా రెడ్డి, కోటేస్వరయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.







పూతలపట్టు : మైదానంలో బ్యాడ్మింటన్ ఆడుతున్న క్రీడాకారులు, ఐరాల: విజేతగా నిలిచిన జంగాలపల్లె జట్టుకు బహుమతి అందజేస్తున్న ప్రభాకర్‌రెడ్డి, కికెట్ పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు

---

### నేడు అఖిల భారతీయ యాదవ మహాసభ

**గుడిపాల:** మండలంలో ఆదివారం ఉదయం అఖిల భారతీయ యాదవ మహాసభ నిర్వహించనున్నట్లు మండల యాదవ మహాసభ అధ్యక్షులు గోపినాథ్ యాదవ్ అన్నారు. మండల కేంద్రం సమీపంలోని ఇండియన్ పెట్రోల్‌బంక్ ఆవరణలో ఈ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలంలో యాదవ సభ్యులు ప్రతి ఒక్కరూ హాజరు కావాలని కోరారు.

### నేడు పన్ను చెల్లింపునకు ఆఖరు

**చిత్తూరు అర్బన్:** చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెండవ అర్ధ సంవత్సరం పన్నులను ఎలాంటి అపరాధరుసుం లేకుండా చెల్లించడానికి ఆదివారమే ఆఖరి అవకాశమని నగర కమిషనర్ అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 31వ తేదీలోగా పన్నును చెల్లించి అపరాధ రుసుం నుంచి మినహాయింపు పొందాలన్నారు. ఆఖరి రోజు కావడంతో ఆదివారం రోజున నగరపాలక కార్యాలయంలో పురసేవా కౌంటర్ యథావిధిగా పనిచేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని పన్ను చెల్లింపుదారులు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

### క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ కల్పలత

**చిత్తూరు కలెక్టరేట్ :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ రూపొందించిన క్యాలెండర్‌ను ఎమ్మెల్సీ కల్పలత ఆవిష్కరించారు. ఆ సంఘ నాయకులు శనివారం ఎమ్మెల్సీని విజయవాడలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరోత్తమ రెడ్డి టీచర్ల సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లారు.

### కార్పొరేషన్ ఎంహెచ్‌ఓ బదిలీ

**చిత్తూరు అర్బన్:** చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రజారోగ్య శాఖ అధికారి ఎంహెచ్‌ఓగా పనిచేస్తున్న డాక్టర్ లోకేష్ బదిలీ అయ్యారు. ఏడాది క్రితం డిప్యూటేషన్‌పై చిత్తూరు కార్పొరేషన్‌కు ఆయన రాగా, ప్రస్తుతం డిప్యుటేషన్ గడువు ముగియడంతో మాతృశాఖకు రిపోర్టు చేశారు.

---

## రికార్డులు భద్రపరిచే గదుల పరిశీలన

**చిత్తూరు అర్బన్:** నగరపాలక కార్యాలయంలో అన్ని విభాగాలకు సంబంధించి రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని నగర కమిషనర్ అరుణ అధికారులను ఆదేశించారు. నగరపాలక కార్యాలయంలోని రికార్డులు భద్రపరిచే గదులను శనివారం కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డు గదుల్లో రికార్డుల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేసి రికార్డులను విభాగాల వారీగా క్రమబద్ధీకరించాలని, రికార్డు గదిని సరికొత్తగా తీర్చిదిద్దాలన్నారు. అంతకుముందు కమిషనర్ రెవెన్యూ, ఇంజినీరింగ్ విభాగాలను పరిశీలించారు. రెవెన్యూ విభాగంలో పేరుకుపోయిన రికార్డులను రికార్డు గదికి తరలించాలని, అధికారులు, ఉద్యోగులకు సరిపడేలా చాంబర్లు, కుర్చీలు ఏర్పాటు చేయాలని ఏఈ రజినీని ఆదేశించారు. కమిషనర్ వెంట సహాయ కమిషనర్ గోవర్ధన్, రెవెన్యూ, ఇంజినీరింగ్, ప్రజారోగ్య విభాగం అధికారులు ఉన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న నగర కమిషనర్ అరుణ

## భారతీయ సంస్కృతి మహోన్నతమైనది



పరీక్ష సామగ్రి అందుకున్న విద్యార్థినులు



సమావేశంలో మాట్లాడుతున్న వేణుగోపాల్

**చిత్తూరు కలెక్టరేట్ :** భారతీయ సంస్కృతి మహోన్నతమైనదని రచయిత వేణుగోపాల్ అన్నారు. అమృత భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని గిరింపేట మున్సిపల్ ఉన్నత పాఠశాల, కస్తూర్బా బాలికల పాఠశాల, దొడ్డిపల్లి జెడ్పీ హైస్కూల్, గాండ్లపల్లి మున్సిపల్ పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష సామగ్రి, పెద్దబాలశిక్ష పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. కస్తూర్బా బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సంస్కృతి, సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను, భాషా సాహిత్యాలను తెలుసుకుని పాటించాలని సూచించారు. అనంతరం అమృత భారతి ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు, రైతులకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెద్దబాలశిక్ష, శతకాలు, భగవద్గీతను ప్రాచుర్యంలోకి తెచ్చేందుకు విద్యార్థులకు పుస్తకాలను ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. అనంతరం పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఉచితంగా పరీక్ష సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమాల్లో హరికృష్ణారెడ్డి, హెచ్‌ఎంలు రమేష్‌రెడ్డి, గీతాంజలి, సోమశేఖర్‌రెడ్డి, నరోత్తమరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### బీఎస్ఎన్ఎల్ అడ్వైజరీ కమిటీ మెంబర్‌గా చంద్రమోహన్

**తవణంపల్లె:** బీఎస్ఎస్ఎల్ జిల్లా అడ్వైజరీ కమిటీ మెంబర్‌గా తవణంపల్లెకు చెందిన కె.వి.చంద్రమోహన్ నియమితులయ్యారు. ఈ మేరకు న్యూ ఢిల్లీ బీఎస్ఎన్ఎల్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందాయి. బీజేపీలో వివిధ హోదాల్లో పనిచేసిన చంద్రమోహన్‌కు తాజాగా ఈ పదవి వరించినట్లు పార్టీ శ్రేణులు తెలిపాయి.

## సంక్షేమం పేదలందరికీ అందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న హరిప్రసాద్‌రెడ్డి



ప్రసంగిస్తున్న స్పెషలాఫీసర్ మధుసూదన్ రెడ్డి

**బంగారుపాళెం:** పేదలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించాలని ఇన్‌చార్జి ఎంపీడీఓ హరిప్రసాద్‌రెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీఓ సమావేశ భవనంలో శనివారం గ్రామ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, వలంటీర్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, జనవరిలో ప్రభుత్వం అందివ్వనున్న పథకాలను వివరించారు. గ్రామ సచివాలయాల ద్వారా వలంటీర్లు అందిస్తున్న సేవలను అభినందించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఈఓపీఆర్‌డీ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**గుడిపాల:** సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికీ అందించాలని మండల స్పెషలాఫీసర్ మధుసూదన్ రెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జనవరిలో వైఎస్సార్ ఆసరా, చేయూత పథకాలను ప్రతి ఒక్కరికీ అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఫిబ్రవరిలో వలంటీర్లకు వందనం కార్యక్రమం ఉంటుందన్నారు. జనవరిలో రూ.3 వేల పింఛన్ పంపిణీపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఎంపీడీవో రాజశేఖర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

---

# వేడుకల పేరుతో అత్యుత్సాహం వద్దు

- ప్రశాంతంగా నూతన సంవత్సరాన్ని జరుపుకోండి
- నిబంధనలు పాటించండి
- అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తాం
- డీఎస్పీ శ్రీనివాసమూర్తి వెల్లడి



డీఎస్పీ శ్రీనివాసమూర్తి

**చిత్తూరు అర్బన్:** నూతన సంవత్సర వేడుకల పేరుతో అత్యుత్సాహం ప్రదర్శించొద్దని, నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తామని డీఎస్పీ శ్రీనివాసమూర్తి హెచ్చరించారు. చిత్తూరు నగరంలోని తన కార్యాలయంలో ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు. నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగించకూడదని స్పష్టం చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా నిర్వహించే వేడుకలకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలన్నారు.

నిబంధనలు ఇలా...


- ఆదివారం రాత్రి పది గంటల తరువాత ప్రజలు గుంపులుగా తిరగరాదు. ఒకే ప్రదేశంలో సమూహం కాకూడదు.
- రాత్రి వాహనాల తనిఖీ ఉంటుంది. మద్యం తాగి వాహనాలు నడపకూడదు.
- జల్సా పేరుతో బైక్‌లో ముగ్గురు వెళితే కేసులు పెడతాం.
- వీధుల్లో, రోడ్లపై ఎటువంటి కేక్ కటింగ్ కార్యక్రమాలు చేయకూడదు.
- కేక్ కటింగ్ చేయాలనుకునే వారు తమ ఇళ్లల్లో వారి కుటుంబ సభ్యులతో నూతన సంవత్సరం వేడుకలు చేసుకోవాలి.
- రాత్రి 10 గంటల తరువాత బార్స్, హోటల్స్, రెస్టారెంట్‌లు మరియు టీ స్టాల్స్‌కు తాళం వేయాలి.
- ఎటువంటి ఎంటర్‌టైన్‌మెంట్ కార్యక్రమాలు పబ్లిక్, ప్రైవేట్ ప్రదేశాలలో నిర్వహించేందుకు అనుమతి లేదు.
- బ్లూ కోట్, రక్షక్ టీంతో రాత్రిపూట గస్తీ నిర్వహిస్తాం.
- సోషల్ మీడియాలో అభ్యంతకరమైన, అసభ్యకరమైన అంశాలు పోస్ట్ చేయకూడదు.
- అర్ధరాత్రి యువత తాగిన అత్యుత్సాహం ప్రదర్శించకుండా వేడుకను ప్రశాంతంగా జరుపుకోవాలి.
- ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్లు తీసి అధిక శబ్దాలతో రోడ్లపైకి వచ్చిన వ్యక్తులపై కఠినంగా వ్యవహరిస్తాం.
- వీధి దీపాలను ధ్వంసం చేయడం, ప్రభుత్వ సంస్థలకు భంగం కలిగిస్తే ఉపేక్షించేదిలేదని ఆయన హెచ్చరించారు.

**నేడు పోలీస్ యాక్టు అమలు**

**బంగారుపాళెం:** మండలంలో ఆదివారం రాత్రి పోలీస్ యాక్టు అమలులో ఉంటుందని సీఐ నాగరాజరావు తెలిపారు. మండల కేంద్రంలో దుకాణ యజమానులు రాత్రి 10 గంటలకు దుకాణాలు మూసి వేయాలన్నారు. రోడ్లపైకి వచ్చి యువకులు కేక్ కట్ చేయడం, వాహనాలను వేగంగా నడపడాన్ని నిషేధించినట్లు చెప్పారు. గుంపులు, గుంపులుగా గుమికూడరాదన్నారు. నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

---

### జగనన్నతోనే సంక్షేమం, అభివృద్ధి



బోర్డును ఆవిష్కరిస్తున్న పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి

**ఐరాల:** రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమం పథంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నడిపిస్తున్నారని పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పుత్రమద్ది సచివాలయంలో శనివారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల్లో అవినీతికి తావు లేకుండా పార్టీలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులకు నేరుగా అందిస్తున్న ఘనత జగనన్నకే దక్కిందన్నారు. టీడీపీ పాలనలో జన్మభూమి కమిటీల ద్వారా అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని చెప్పారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి జగనన్న ప్రభుత్వాన్ని గెలిపించి, మరిన్ని సంక్షేమ పథకాలు అందుకోవాలన్నారు. అనంతరం సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి, పార్టీ జెండాను ఎగురువేశారు. కార్యక్రమంలో స్థానిక పార్టీ నేతలు పాల్గొన్నారు.

### అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆసరా నిధులు



పత్రాలను సర్పంచ్‌కు అందిస్తున్న సిబ్బంది

**గుడిపాల:** అర్హులైన ప్రతి ఒక్క మహిళా సంఘంలోని డ్వాక్రా సభ్యులకు వైఎస్సార్ ఆసరా నిధులను ప్రభుత్వం అందజేయనున్నట్లు వసంతాపురం సర్పంచ్ రజినీకాంత్ అన్నారు. వసంతాపురం సచివాలయంలో శనివారం వైఎస్సార్ ఆసరా నిధులపై సోషల్ ఆడిట్‌పై డిస్‌ప్లేను ప్రదర్శించారు. మాట్లాడుతూ 45 సంఘాలకు గాను రూ.76 లక్షలు రుణమాఫీ కింద నాలుగో విడత ఆసరా డబ్బులు జమ అవుతాయని చెప్పారు. సంఘం సభ్యులందరూ వారి పేర్లను సరిచూసుకొని వారి బ్యాంకు ఖాతా నెంబర్లు సరిగ్గా ఉన్నాయా లేదా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో వెలుగు సీసీ హేమచంద్రారెడ్డి, సంఘమిత్ర సరస్వతి పాల్గొన్నారు.

### గ్రామాల్లో వైద్యసేవలు

**తవణంపల్లె:** మండలంలో అపోలో హాస్పిటల్ టోటల్ హెల్త్ సేవలను అందిస్తున్నట్లు సీఓఓ రాంబాబు తెలిపారు. మండలంలోని గాజులపల్లెలో సర్పంచ్ సురేష్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి బీపీ, సుగర్ పరీక్షలు చేయించి మందులు అందజేస్తున్నట్లు వివరించారు.

### స్థల పరిశీలన

**చిత్తూరు రూరల్:** నగరంలోని తేనెబండ ప్రాంతంలో కార్పెంటర్ల వర్క్‌షాప్‌కు రాష్ట్ర ప్రభుత్వం స్థలాన్ని మంజూరు చేసింది. ఈ స్థలాన్ని శనివారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ బుల్లెట్ సురేష్ పరిశీలించారు. మంత్రి పెద్దిరెడ్డి సహకారంతో స్థలం మంజూరైందన్నారు.


**PUBLIC NOTICE**

This is to inform general public that M/s. Sri Salasar Granites, a sole proprietary concern, rep. by Prop: Sri Pradeep Kumar, situated at Sy. No 169/3, Reddigunta Post,Anupalli (V), Chittoor (M), Chittoor District., has approached A.P. State Financial Corporation for sanction of a Medium Term Loan of Rs.23.00 lakhs under MSME-MTL Scheme.

The below mentioned property belonging to Sri Pradeep Kumar, S/o. Sri Sanwar Mal is being offered as security for the loan.

Freehold interest in Industrial land and buildings Bearing D. No.37-555, admeasuring Ac.0.27 cents out of Ac. 0.57 cents, in Sy. No 169/3, Revenue Ward No. 37, situated at Reddigunta Post, Anupalli (V), Chittoor (M), Chittoor District., bounded by East: Land of Sri D.Kesavulu Naidu,West: Land sold by Nandagopal & Others Presently 20 feet Road extended from 40 feet road to M/s. Lakshmi Granites, North: Land of D. Kesavulu Naidu at present 15 feet width Road and South:40 feet width Road.

The above property is proposed to be offered for loan by depositing Original Regd. Sale Deed Doc.No. 6162/2018, Dt. 05.11.2018, Registered with SRO of Chittoor.

Any person having any objection / claim for the above may lodge their claims/ objections within Seven days from the date of this Notice.

If no objections are received, further action will be taken concluding that the properties are free from all adverse claims and objections.

Date: 27.12.2023

Branch Manager,
**A.P. State Financial Corporation,**
D.No.2-2-388/B, N.T. Road, Balaji Colony, Tirupati - 517 502,
Ph.0877-2260792, 9949358506